
ప్రజాశక్తి

సోమవారం 27 అక్టోబర్ 2025





ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు సంబంధించిన మెంటల్ ఎబిలిటీ టెస్ట్‌పై ఉచిత అవగాహన సదస్సు నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎం.వి చలపతి అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి పాల్గొన్న ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.మాజీ ఎంఎల్సి, జెవివి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు సివిల్ ట్రైనింగ్(కోచింగ్)టీమ్ సీనియర్ సభ్యులు, శ్రీహరిణి ఐఎఎస్ అకాడమీ, నరసరావుపేట, శ్రీధర్స్ అకాడమీ తెనాలికి చెందిన నిష్ణాతులైన అధ్యాపకులు శ్రీ ఎ. శ్రీధర్ , మెంటల్ ఎబిలిటీ టెస్ట్ లో భాగంగా ఉన్న అర్థమెటిక్ రీజనింగ్ పైనఅవగాహన కలిగించారు. అనంతరం మెటీరియల్స్ పంపిణీ చేశారు.జెవివి జిల్లా నాయకులు ఏ. విజయ్ కుమార్, పి.బుజ్జయ్య, డాక్టర్ శ్రీనాయక్, కస్తూరెడ్డి,ఉదయభాస్కర్, యూ.టి.యఫ్. జిల్లా కార్యదర్శి చలపతి శర్మ, జిలానీ, కిష్ట, విద్యాధరన్, మోహన్ రెడ్డి ఉన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

శిథిలావస్థలో వసతి గృహం

పేద విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసింది. పాలకుల నిర్లక్ష్యం.. అధికారుల పర్యవేక్షణ లోపంతో నేడు ఆ సంక్షేమ వసతి గృహాలు సమస్యలకు నిలయంగా మారాయి. ఆ క్రమంలోనే మండల కేంద్రంలో దశాబ్దాల కిందట నిర్మించిన ఎస్సి బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరింది. భవనంలో సుమారు 12 గదులు ఉండగా స్లాబ్ పెచ్చులు ఊడి పడుతోంది. నేల మీద వేసిన బండలు కూడా గుంతలు ఏర్పడి ఇసుక బయటకు వచ్చాయి. గదులకు తలుపులు, కిటికీలు లేవు. ఒకటి రెండు రూములలో ఉన్నాయి. ఏ సమయంలో స్లాబ్ పెచ్చులు ఊడి పడుతాయోనని విద్యార్థులు, సంక్షేమ అధికారులు భయాందోళన చెందుతున్నారు. వర్షాకాలం స్లాబ్ నుండి వర్షపు నీరు ఉరుస్తూ రూములలో నీరు నిల్వ ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గడచిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఈ వసతి గృహం జిల్లా స్థాయిలో గుర్తింపు పొందింది.

- స్లాబ్ నుంచి ఊడి పడుతున్న పెచ్చులు
- వర్షం పడితే కారుతున్న స్లాబ్
- తలుపు చెక్కలు లేని కిటికీలు
- భయాందోళనలో విద్యార్థులు

ప్రజాశక్తి మర్రిపాడు

మండలంలో నాలుగు వసతి గృహాలు ఉన్నాయి. బిసి బాలుర వసతి గృహం విద్యార్థుల కొరతతో ఆపేశారు. కంపసముద్రం ఎస్‌సి బాలుర వసతి, మర్రిపాడు బాలికల వసతి గృహాలకు ఇటీవల మరమ్మతులు చేపట్టారు. ప్రస్తుతం రెండు వసతి గృహాలు బాగానే ఉన్నాయి. బాలికల వసతి గృహంలో వాటర్ ప్లాంట్ పాటు అన్నీ సౌకర్యాలు ఉన్నాయి. ఇటీవల వసతి గృహాల సాధికారిక అధికారిణి వసతి గృహాలను పరిశీలించి, సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆమె ఆదేశించారు. బాలికల వసతి గృహంలో ఆర్ఓ



పెచ్చులూడుతున్న స్లాబ్



శిథిలావస్థకు చేరిన ఎస్‌సి బాలుర వసతి గృహం

వాటర్‌ప్లాంట్‌ను పరిశీలించారు. అన్ని వసతి గృహాల పరిస్థితులను తెలుసుకొని ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశమవుతానని తెలిపారు. వసతి గృహాల్లోని విద్యార్థుల పట్ల సంక్షేమాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించి యున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

వసతి గృహం శిథిలావస్థకు చేరింది. స్లాబ్ పెచ్చులు ఊడిపడుతున్నాయి. వర్షాకాలం ఉరుస్తుంది. హాస్టల్ భవనం గూర్చి ఉన్నతాధికారులకు తెలియజేశాము. జిల్లా డిడి వసతి గృహాన్ని పరిశీలించారు. ప్రత్యామ్నాయంగా ప్రయివేట్ బిల్డింగ్ చూడాలని చెప్పారు. వసతులు ఉండే బిల్డింగ్ చూస్తున్నాము..

మహమ్మద్ అలీ,
ఎస్‌సి వసతి గృహం సంక్షేమాధికారి

వృద్ధ దంపతులు బలవన్మరణం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణం జనార్ధన కాలనీలో నివాసముంటున్న ఇద్దరు వృద్ధ దంపతులు ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. పువ్వాడి పున్నయ్య (82) రోశమ్మ (70) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. పున్నయ్య,రోశమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు.వారికి ఉన్న ఆస్తిని నాలుగు భాగాలుగా చేసి పంపిణీ చేశారు. ముగ్గురు కుమారులకి మూడు భాగాలతోపాటు ఒక ఒక భాగం ఆస్తిని పున్నయ్య దంపతులు ఉంచుకున్నారు. వృద్ధాప్యంలో కుటుంబ సభ్యులు సక్రమంగా చూడడం లేదని, దీంతో జీవితంపై విరక్త కలిగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. ఆదివారం ఉదయం పురుగులు మందు తెచ్చిన పున్నయ్య తాగడంతో పాటు తన భార్య రోశమ్మకు ఓఆర్ఎస్ అని చెప్పి తాపించినట్లు తెలిసింది. పురుగుల మందు తాగిన విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు తొలు పున్నయను కందుకూరులోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికేమరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. వైద్యం కోసం పున్నమ్మను ఆస్పత్రిలో లో చేర్పించగా ఆమె కూడా మరణించింది. కందుకూరు పట్టణ పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ శివ నాగరాజు తెలిపారు. అనారోగ్య సమస్యల కారణంగా దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఎస్ఐ తెలిపారు.



ఆత్మహత్య చేసుకున్న వృద్ధ దంపతులు

'మొంథా' తుపాన్‌తో జాగ్రత్త..!

'మొంథా' తుపాన్‌ను ఎదుర్కోవడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు కలెక్టర్, ఎస్పిలకు ఆదేశాలు జారీ చేశారు. తుపాన్ నేపథ్యంలో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. 29 వరకు తుపాన్ ప్రభావం ఉండనుంది. కాకినాడ, - విశాఖపట్నం మధ్యలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఈ నేపథ్యంలో 144 రిలీఫ్ కంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా నిరంతరం అధికారులతో మాట్లా డుతున్నారు. పెన్నాకు వరద ఉధృతి పెరిగింది. పెన్నా తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. తుపాన్ తీవ్రత దృష్ట్యా నేడు విద్యా సంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు.

- ○అధికారులకు సిఎం ఆదేశం
- ○144 సహాయ కేంద్రాలు ఏర్పాటు
- ○రెండు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధం
- ○'పెన్నా'కు ఉధృతంగా నీరు
- ○మంత్రి, కలెక్టర్ సమీక్ష
- ○నేడు విద్యా సంస్థలకు సెలవు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

బంగాళాఖాతంలో 'మొంథా" తుఫాన్ సముద్రంలో కేంద్రీకృతమైంది. ఇది మరింత బలపడి ఈనెల 28 పెను తుపాన్‌గా మారనుందని విశాఖపట్నం వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఎలాంట పరిస్థితినైనా ఎదుర్కోవడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో కావలి, బోగోలు, అల్లూరు, విడవలూరు, ముత్తుకూరుతోపాటు తీర మండలాల్లో 42 సమస్మాతక గ్రామాలు, 166 హాబిటేషన్లు గుర్తించారు. తుపాన్ ప్రభావం సమయంలో ప్రజలకు సురక్షిత ఆశ్రయం కల్పించేందుకు 144 రిలీఫ్ సెంటర్లను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 25న తహశీల్దార్లు, ఎంపిడిఒలతో ఈ కేంద్రాలను పరిశీలించామని, అన్ని సెంటర్లు అక్టోబర్ 26 రాత్రి (ఆదివారం) 8 గంటలలోగా పూర్తిగా అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. అక్కడ అవసరమైన అన్ని ఏర్పాటు చేశారు. మంచినీరు, భోజనం వసతులు కల్పిస్తున్నారు. ప్రజలు అవసరమైతే ఈ రిలీఫ్ కేంద్రాలను ఉపయోగించుకోడానికి ఏర్పాట్లు చేశారు. జాతీయ, రాష్ట్ర రహదారుల్లో 27 ప్రదేశాలు, రైల్వే మార్గాల్లో 16 ప్రదేశాలు వరదలకు లోనయ్యే అవకాశం ఉందని గుర్తించారు. ఇక్కడ ఆర్అండ్‌బి, పిఆర్ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. పోలీసులు రక్షణ ఉండి,



సమీక్షిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చేలా చూస్తున్నారు. జిల్లాలోని . 377 చౌక దుకాణాలతో రిలీఫ్ సెంటర్లను అనుసంధానించి అవసరమైన పిడిఎస్ బియ్యం సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నారు. తుఫాన్ సమయంలో గర్భిణులు, బాలింతలు, వద్దులు సురక్షితంగా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వచ్చే వారం రోజుల్లో ప్రసవ తేదీ ఉన్న 312 మంది గర్భిణులను గుర్తించారు. అందులో 45 మంది అధిక ప్రమాద గర్భధారణ గలవారిగా గుర్తించి రవాణా సౌకర్యంతో ఆస్పత్రికి తరలించేలా ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో కూరగాయలు అందుబాటులో ఉంచేందుకు 82 డీసెంట్రలైజ్డ్ రైతు బజార్లు ఏర్పాటు చేశారు. విజయ డెయిరీ ద్వారా పాలు సరఫరా నిరాటంకంగా కొనసాగించేలా చర్యలు తీసుకున్నారు. తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా డిటిఆర్‌లు, కండక్టర్లనులను డీసెంట్రలైజ్డ్ విధానంలో సిద్ధంగా ఉంచగా, 35 సిసిడబ్ల్యుఎస్ పథకాలకి బ్యాకప్ పవర్ ఏర్పాటు చేసినట్లు, 823 ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో క్లోరినేషన్ పూర్తి చేసి,. తాగునీటి సరఫరాకై 800 ఆర్వో ప్లాంట్లు సిద్ధంగా ఉంచారు. అలాగ్ 40 వేల నీటి క్యాన్లు సేకరించి అందుబాటులో ఉంచారు. ప్రతి గ్రామంలో మురికినీటి నిల్వలు, వ్యాధులు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్, హైపోక్లోరైట్ ద్రావణం, చీపుర్లు అందుబాటులో ఉంచారు. సోమశిల, కండలేరు ప్రాజెక్టులలో నీటి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోలను రియల్‌టైమ్‌లో మానిటర్ చేస్తున్నారు. పెన్నా నది పరివాహక సమీప ప్రాంతాల్లో వరదలు ప్రభావం చూపే 40 సున్నిత ప్రదేశాలను గుర్తించి తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నారు. బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్, సంస్థలతో సమావేశం నిర్వహించి, 2100 మొబైల్ టవర్స్‌కు పవర్ బ్యాకప్ ఏర్పాటు చేశారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమిం చారు. నెల్లూరులో ఒక ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం.. కావలిలో మరొక ఎన్‌డిఆర్‌ఎఫ్ బందాన్ని సిద్ధంగా ఉంచారు.

పెన్నాకు ఉధృతంగా నీరు..!

తుపాన్ నేపథ్యంలో ఇప్పటికే సోమశిల నుంచి నాలుగు గేట్లు ద్వారా భారీగా పెన్నాకు వరద నీరు వస్తుంది.తుపాన్ వచ్చి భారీ వర్షాలు వస్తే పరిస్థితి మరింత దయనీయంగా ఉండనుంది. ఈ నేపథ్యంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంగంలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పెన్నాకు నీరు వస్తున్నందున పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. నదులు ఉధృతంగా ప్రవహించే పరిస్థితి ఉండడంతో అక్కడ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఎంపి వేమిరెడ్డితో 'వేముల' భేటి

ప్రజాశక్తి - లింగసముద్రం : నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని లింగసముద్రం మండలం టిడిపి మాజీ మండల అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేముల గోపాలరావు మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో కలిసి వివిధ అంశాల మీద చర్చించారు. ఆయన వెంట లింగసముద్రం మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కండే మాలకొండయ్య,తెలుగుదేశం పార్టీ నాయకులు గనకనపల్లి బాల నారాయణ,వెన్నపూస సురేష్ ఉన్నారు.



ఆటోమేటిక్ టెస్టింగ్ కేంద్రాలను రద్దు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ఆటో ,రవాణా రంగ కార్మికులకు ఆర్థిక ఇబ్బందులు కలిగించే ముత్తుకూరు మండలం కప్పల దోరువు వద్ద ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ సెంటర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండల పట్టణ కేంద్రాలల్లో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొలగట్ల సురేష్, మారుబోయిన రాజాలు పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ఆటో కార్మికులందరూ భారీ స్థాయిలో ప్రదర్శనలు నిర్వహించి అనంతరం సమీపంలోని తహసిల్దార్ కార్యాలయాల ఎదుట, కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు.

యూరియా కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని పేడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎంఎల్ఎ సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఆదివా రం రైతులకు యూరియా కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి వి రమణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పేడూరు పిఏసిఎస్ అధ్యక్షులు గూడూరు నారాయణ రైతులకు యూరియా కార్డుల పంపిణి చేశారు. జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మెన్ సోమిరెడ్డి శ్రీనివాసుల, మండల వ్యవసాయ అధికారి శిరీష రాణి, సొసైటీ పర్సన్స్ మేనాటి శీనయ్య, దేవరాల ప్రవీణ్, తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కొణతం రఘుబాబు, బీజేపీ నాయకులు అన్నం శ్రీనివాసులు, తుల్లూరు జనార్ధన్,టిడిపి నాయకులు మాగుంట రమ ణారెడ్డి, ఎస్. రేవంత్ రెడ్డి టి.నాగేశ్వరావు ఉన్నారు.



'రాళ్లపాడు'లో జలహారతి

ప్రజాశక్తి - లింగసముద్రం : రాళ్లపాడు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నుండి నీటిని మన్నేరుకు విడుదల చేసిన సందర్భంగా గంగమ్మకు హారతి ఇచ్చారు.ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో రాళ్ళపాడు ప్రాజెక్ట్ ఆయకట్టు సంఘం అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గంగమ్మకు చీర,పసుపు కుంకుమ సమర్పించి జలహారతిని ఇచ్చారు .ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో ఉన్న చివర భూములకు కూడా నీటిని అందిస్తా మన్నారు. ప్రాజెక్టు డి.ఈ వెంకటేశ్వర్లు,ఏఈ మనోహర్,తెలుగుదేశం పార్టీ నాయకులు సోంపల్లి మనోహర్,అడపా రంగయ్య, ఉమ్మనేని సుబ్బారావు, రైతులు ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.



రహదారికి మరమ్మతులు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు నుంచి మొగుల్లూరు వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న చిన్న చేరువు కట్టపైన రోడ్డుకు ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పెద్ద రంధ్రం పడటం కారణంగా రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో గుడ్లూరు సర్పంచ్ శంకర్, ఎంపిడిఒ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆ రోడ్డు గుంటను మట్టితో నింపి రాకపోకలకు అనుకూలంగా రోడ్డుకు మరమ్మతులు చేశారు. గుడ్లూరు సర్పంచ్ శంకర్. ఎంపీడీవో వై వెంకటేశ్వర్లు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నాలుగు గేట్లు ఎత్తివేత

ప్రజాశక్తి - లింగసముద్రం : రాళ్లపాడు ప్రాజెక్టు లోకి ఎగువ ప్రాంతం నుంచి భారీగా నీరు రావడంతో ఆదివారం తెల్లవారుజామున కొత్త సిల్వే లోని నాలుగు గేట్లు ఎత్తి 4వేల క్యూసెక్కుల నీటిని మన్నేరుకు విడుదల చేసినట్లు ప్రాజెక్టు డి.ఈ వెంకటేశ్వర్లు చెప్పారు. ఉదయం 7 గంటల వరకు నాలుగు గేట్ల ద్వారా నీటిని మన్నేరుకు విడుదల చేసి ఏడు గంటల సమయంలో రెండు గేట్లను దించారు. మధ్యాహ్నం మూడున్నర వరకు రెండు గేట్లు ద్వారా నీటిని విడుదల చేసి ఒక గేటును దించి ఒక గేటు ద్వారానే 1000 క్యూసెక్కుల నీరు మన్నేరుకు విడుదల చేశారు. రాత్రి 7 గంటలకు ఒక్క గేటును కూడా దించి వేసినట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 18.7 అడుగుల నీటిమట్టం ఉంది ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుండి నీటి ప్రవాహం ఉండడంతో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని డిఈ తెలిపారు.



రాళ్లపాడు ప్రాజెక్టు

ప్రాజెక్టును సందర్శించిన ఎస్‌పి : రాళ్లపాడు ప్రాజెక్టును నెల్లూరు జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో సందర్శించారు. సందర్భంగా ఎస్పీకి ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టులోని నీటిమట్టం నీటి ప్రవాహం గురించి వివరించారు. ఆమె వెంట డిఎస్‌పి బాలసుబ్రమణ్యం,కందుకూరు సిఐ అన్వర్ బాషా, గుడ్లూరు సీఐ మంగారావు తహశీల్దార్ కోటేశ్వరరావు,లింగసముద్రం ఎస్ఐ నారాయణ సిబ్బంది ఉన్నారు.

'బుర్రా'ను కలిసిన మహిళా నాయకులు

ప్రజాశక్తి -కందుకూరు : మండల మహిళా విభాగం అధ్యక్షులుగా నియమితులైన వలేటి వారి పాలెం మండల అధ్యక్షురాలు వంకదారి కామేశ్వరి, గుడ్లూరు మండల అధ్యక్షురాలు చెన్నారెడ్డి సుశీల, ఉలవపాడు మండల అధ్యక్షురాలు పండాల సుందరమ్మ ఆదివారం మర్యాదపూర్వకంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌ని వైసిపి కార్యాలయంలో కలిశారు. ఆయనను సత్కరించారు. వైసిపి నాయకులు గణేశం గంగిరెడ్డి, తోకల కొండయ్య, చెక్కా సింగయ్య, కాట్రగడ్డ వెంకట్రావు, తన్నీరు ధరణి ఉన్నారు.

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ సరికాదు : బుర్రా

ప్రజాశక్తి - ఉలవపాడు : మండలంలోని మన్నేటికోట గ్రామంలో ఆదివారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వైసిపి మండల కన్వీనర్ న న్నం పోతురాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగాఆ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని మాట్లాడారు . రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటు వ్యక్తులకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. వైస్ ఎంపీపీ ఫజల్,తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, చీమల రాజా, పాలవల్లి అమర్నాథ్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు అప్పనబోయిన వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి,గోత్తల శివయ్య, తాటికొండ వెంకట్రావు, వెలిచెర్ల ధనకోటి,మద్దసాని నవీన్ ఉన్నారు.



ఉలవపాడులో..

గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలం సాలిపేటలో ఆదివారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎంపీపీ పులి రమేష్, వైస్ ఎంపీపీ మోరబోయిన శ్రీరాములు, మండల ఉపాధ్యక్షులు చాసల బాలాజీ, కాట్రగడ్డ వెంకట్రావు, తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, బిల్లా రమణయ్య,కంప రాజు సాంబశివరాజు, రషీద్, గొర్ల రమేష్ ఉన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని కంచరగుంటలో ఆదివారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో ఈ కార్యక్రమం చేపట్టారు. కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు ఈదర రమేష్ బాబు, జిల్లా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఉపాధ్యక్షులు దొడ్డంరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, మండల రైతు విభాగ అధ్యక్షులు గోగినేని రామాంజనేయులు, మండల యువజన విభాగ ఉపాధ్యక్షులు బొల్లిబోయిన వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' రద్దు

ప్రజాశక్తి-నెల్లూరు : నేడు కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (గ్రీవెన్సు) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొంతా తుఫాన్ కారణంగా సోమవారం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశమున్నందున ప్రజల నుండి వినతులను స్వీకరించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని తాత్కాలిక రద్దు చేశామన్నారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని విజ్ఞప్తి చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 21వ డివిజన్ పరిధిలోని ఉమ్మారెడ్డి గుంట ప్రాంతంలో డివైఎఫ్ఐ నూతన కమిటీ ఏర్పడింది. ఆదివారం స్థానిక సిపిఎం శాఖ కార్యాలయంలో డివైఎఫ్ఐ సమావేశం నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ, రూరల్ కార్యదర్శి గోను చైతన్యలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఆవిర్భవించిన విధానం, నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలు, సాధించిన విజయాలపై చర్చించారు. గతంలో ఈ ప్రాంతంలో పలు సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన పోరాటాలు, సాధించిన విజయాలు, ఆ పోరాటాలు, ఉద్యమాలల్లో కిరాయి గుండాల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన డివైఎఫ్ఐ నాయకత్వాన్ని ఆశయాలను వివరించారు. అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. డివైఎఫ్ఐ రూరల్ సహాయ కార్యదర్శి డి. రాజా ,డివైఎఫ్ఐ రూరల్ సహాయ అధ్యక్షులు బాపనయ్య "డివైఎఫ్ఐ రూరల్ కమిటీ సభ్యులు డి .సుబ్రహ్మణ్యం ,"సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు" పోతురాజు. శ్రీనివాసులు 21వ డివిజన్ శాఖ కార్యదర్శులు ఏ.శ్రీనివాసులు ,సిహెచ్ .రత్నం తదితరులు పాల్గొని ప్రసంగించారు. నూతనంగా ఏర్పడిన డివైఎఫ్ఐ కమిటీ యువకులు చెడు మార్గంలోనూ చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా స్థానికంగా ఉండే ప్రజా సమస్యల పట్ల పోరాడడానికి కృషి చేయాలన్నారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు గా టి. పవన్ సాయి, బి. రమణ, సహాయ కార్యదర్శి పి. శ్రీనివాసులుగా ఎన్నికైనట్లు ప్రకటించారు.




మాట్లాడుతున్న నాయకులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఉలవపాడు : మొంథా తుపాన్‌ను దృష్టిలో పెట్టుకుని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఉలవపాడు, చాకిచర్ల, కరేడు, రామాయపట్నం గ్రామాల్లో షెల్టర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సానిక తహశీపల్దార్ కార్యాలయంలో ఆదివారం జాయింట్ కలెక్టర్ ఎం వెంకటేశ్వర్లు అధికారులతో సమీక్ష నిర్వహించారు. కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, స్థానిక తహశీల్దార్ టి. శ్రీనివాసులు

ప్రజాశక్తి -సైదాపురం : తుపాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలలో భాగంగా ఆదివారం సైదాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ రాంమోహన్ రెడ్డి, అన్నీ శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. అధికారులు నాలుగు రోజులు హెడ్ క్వార్టర్ లలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, పీఆర్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : తుపాను ప్రభావం తీవ్రంగా ఉంటుందని కలెక్టర్, కందుకూరు సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తుగా తుఫాన్ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తహశీల్దార్ ఎం.కోటేశ్వరరావు చెప్పారు. మండలంలోని లింగసముద్రం, పెద్దపవని,వి.ఆర్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేశారు. మూడు శిబిరాలను ఎంపిడిఒ శ్రీనివాసులు,ఎస్సై నారాయణతో కలిసి పరిశీలించారు. మండలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.



లింగసముద్రంలో..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు డివిజన్‌లో మొంథా తుఫాను ప్రభావం కారణంగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విపత్తు నిర్వహణ తెలిపిందని సబ్‌కలెక్టర్ హిమ వంశీ తెలిపారు. కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

దురాశ దు:ఖం మిగిల్చింది..!

ప్రజాశక్తి -గుడ్లూరు

దురాశ దు:ఖం మిగిల్చింది.. ఓ వ్యక్తి ఆశకు పోయాడు. అసలకు ఎసరు తెచ్చుకున్నాడు. వివరాల మేరకు గుడ్లూరు చెందిన చుండూరు కొండయ్య అనే వ్యక్తి కావలికి చెందిన గోపాలు కృష్ణ అనే వ్యక్తికి నమ్మకంతో అప్పు రూపేణ రూ. రూ. 90,000 ఇస్తే నెలలోపల లక్ష రూపాయలు చెల్లిస్తానని నమ్మ పలకడంతో వడ్డీ వస్తుందని కొండయ్య నగదు ఇచ్చాడు. నెల జరగక ముందే గోపాలకృష్ణ రూ. లక్ష రూపాయలు తిరిగి చెల్లించాడు. మళ్లీ కొన్ని రోజుల తర్వాత 1,80,000 నగదు కొండయ్య గోపాలకృష్ణకు ఇచ్చడు. మళ్లీ నెల తిరగకముందే రూ. 2 లక్షల నగదు కొండయ్యకు ఇచ్చాడు. దీంతో వారి మధ్య నమ్మకం బలపడింది. మరీ దురాశకు పోయిన కొండయ్య ఎక్కువ మొత్తంలో వడ్డీ వస్తుందిలే అనుకున్నాడో ఏమో.. ఈసారి ఏకంగా స్నేహితుల దగ్గర అప్పు తీసుకుని రూ. 12 లక్షలను గోపాలకృష్ణకు ఫోన్ పే ద్వారా కొండయ్య డబ్బులు వేశాడు. ఇప్పుడు కథ అడ్డం తిరిగింది. నెల తర్వాత గోపాల కృష్ణ కనిపించలేదు. మూడు నెలల పాటు వెతికి చివరకు గోపాలకృష్ణ ఆచూకి కనుగొన్నాడు. డబ్బులు ఇవ్వాలని ప్రశ్నించాడు. ఇదిగో ఇస్తా అదుగో ఇస్తా అంటూ మరో ఆరు నెలల పాటు గోపాలకృష్ణ బాధితున్ని తిప్పుకున్నాడు. ఆ తర్వాత మళ్లీ కొండయ్య డబ్బులు అడడంతో చంపేస్తానని గోపాలకృష్ణ బెదిరించటంతో కొండయ్య స్థానిక పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వెంకట్రావు ఆర్థిక మోసగాడిని అదుపు లోకి తీసుకుని విచారించాడు. తర్వాత మోసగాడు బాధితుడికి చెల్లించాల్సిన 12 లక్షలకు సంబంధించి చెక్కులు రూపంలో ఇచ్చినట్లు తెలిపారు. ఊపిరి పీల్చుకున్న బాధితుడు ఆ చెక్కులను తీసుకుని బ్యాంకుకు వెళ్లాడు. మోసగాడఅకౌంట్లో పైసా కూడా లేదని, ఆ చెక్కులు చెల్లవని చెప్పడంతో కొండయ్య ఖంగుతున్నాడు. వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు గోపాలకష్ణని మళ్ళీ అరెస్ట్ చేశారు. అదుపులోకి తీసుకున్న కొద్ది సమయానికి కావలి నుంచి వచ్చిన అడ్వకేట్ బెయిల్‌పై విడిపించుకుపోయాడు. దీంతో బాధితుడు తనకు న్యాయం చేయాలని పోలీస్టేషన్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడు.

కార్తీకమాస లక్ష దీపోత్సవం

బ్రోచర్ ఆవిష్కరించిన ఎంపి, ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి : నవంబర్ 6,7,8 తేదిల్లో నెల్లూరులో లక్ష కార్తీక దీపోత్సవం జరగనుంది. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతుల చేతుల మీదుగా ఆదివారం ఉదయం వి ఆర్ సి మైదానంలో గుంజ ప్రతిష్టాపన, బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భూమి పూజ చేసిన విపిఆర్ దంపతులు.. అనంతరం గుంజును ప్రతిష్టించి కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. అనంతరం కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమానికి సంబంధించి బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఏడాది వి ఆర్ సి మైదానంలో నవంబర్ 6, 7, 8 తేదీల్లో కార్తీకమాస లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనునట్లు తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఏడాది పదో సంవత్సరం పూర్తి చేసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. 6వ తేదీ ఉదయం గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అదే రోజు సాయంత్రం ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచనం ఉంటుందన్నారు. 3వరోజు కళ్యాణ మహోత్సవంతో కార్యక్రమం ముగుస్తుందని చెప్పారుకార్తీకమాస లక్ష దీపోత్సవ నిర్వాహకులు భాస్కర్ శర్మ, ప్రభాకర్ రావు, సునీల్ కుమార్, విజయ సారధి, టిడిపి నాయకులు వంశీ కష్ణారెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, గుడి హరి రెడ్డి ఉన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎంపి వేమిరెడ్డి దంపతులు

చేనేతల ధర్నా వాయిదా..

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు ఎడి ఆఫీస్ వద్ద 28వ తేదీన మంగళవారం జరగాల్సిన చేనేతల ధర్నా తుఫాన్ కారణంగా వాయిదా పడినట్లు జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు తెలిపారు. తదుపరి తేదీని త్వరలోనే తెలియజేస్తామన్నారు.

నేడు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-కొడవలూరు : కొడవలూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం నాడు ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు మండల కార్యదర్శి తలారి నరసింహం తెలిపారు. ఆటో కార్మికులకు రవాణా కార్మిక సంఘం కార్మికులకు ఆర్థిక ఇబ్బందులు కలిగిస్తున్న ఎటిఎఫ్ సెంటర్లను రద్దు చేయాలని తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తామన్నారు. ఈ ధర్నాకు సిఐటియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ప్రజాశక్తి-ముత్తుకూరు : రవాణారంగ కార్మికులకు నష్టం కలిగిస్తున్న ఎటిఎస్ సెంటర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద రవాణారంగ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా చేస్తున్నట్లు సిఐటియు ముత్తుకూరు మండల కన్వీనర్ గోడ భాస్కర్ ఆదివారం తెలిపారు. ధర్నా అనంతరం అధికారులకు వినతిపత్రం ఇస్తామన్నారు. ఉదయం 11 గంటలకు జరిగే ధర్నా కార్యక్రమానికి కార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కావలి : మెడికల్ కాలేజీలు ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాలసేకరణ కార్యక్రమాన్ని మాజీ ఎంఎల్‌ఎ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలోప్రారంభించారు. పట్టణ వైసీపీ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కనమర్లపూడి వెంకట నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, పందిటి కామరాజు, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి,, మద్దిబోయిన వీరరఘు, జంపాని రాఘవులు, పర్రి మహేశ్వరీ, వెంగళశెట్టి కళ్యాణి, నాగేశ్వరమ్మ, గుడ్లూరు మాల్యాద్రి, వై. చిన్నపుల్లయ్య తదితర వైసీపీ నాయకులు,100 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఆదేశముల మేరకు, ఆత్మకూరు నియోజకవర్గ గౌరవ మాజీ శాసనసభ్యులు మేకపాటి.విక్రమ్ రెడ్డి పిలుపు మేరకు ఎ.ఎస్.పేట మండలం, కుప్పురుపాడు గ్రామ పంచాయతీలో ఆదివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులిమి.వెంకట రమేష్ రెడ్డి, కుప్పురుపాడు గ్రామ పంచాయతీ వైసిపి నాయకులు కంచర్ల.శ్రీనివాసులు నాయుడు, తలచీరు.రామయ్య నాయుడు, బాబునాయుడు, అశోక్ నాయుడు, వేలమూరి.హరికృష్ణ రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని కెనరా బ్యాంక్ సమీపంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆత్మకూరు డివిజన్ పిఎంపి కోశాధికారిని గోలి పద్మావతి సహకారంతో ఆదివారం స్థానిక ఎఎస్ఐ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో నారాయణ హాస్పిటల్, పిఎంపి అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం పిఎంపి పద్మావతి మాట్లాడుతూ నారాయణ మెడికల్ కాలేజీ, హాస్పిటల్, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో ఉచిత వైద్య సలహా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎఎస్‌పేట పరిసర ప్రాంత ప్రజలకు నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా ఉచిత వైద్య సేవలను ఏర్పాటు చేశామని, నారాయణ హాస్పిటల్‌లో చేర్చుకొని ఆరోగ్యమస్తు ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తారని, ఈ సదవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. అనంతరం ఎఎస్ఐ ఎస్.భాస్కర్ రెడ్డిని సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.చరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ యం.సాయి అనూష, డాక్టర్ యం.శ్వేత, పిఎంపిలు షేక్ హజరత్, ఇమ్రాన్, పిఆర్‌ఒలు బి.చైతన్య కుమార్, ఆదిశేషయ్య, స్టాఫ్ జోష్నా, శిరీష, ఉరిచిత, మస్తానమ్మ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-కావలి : డి.ఆర్. విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కావలి వెంగళరావునగర్‌లోని తమ కార్యాలయంలో డి.ఆర్. పేరు మీద 60మంది నిరుపేద వృద్ధులకు రూ.6 వేలు విలువ చేసే 10కేజీల బియ్యం, వంటింటి సరుకులు, రొక్కం రూ.60 పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్వాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రతిమ మాట్లాడుతూ విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు దొడ్ల రామ చంద్రారెడ్డి (డి.ఆర్.) గొప్ప మానవతావాది అని, విద్యాదాత అని, వారు సమాజానికి చేసిన సేవలు అమూల్యమని, డి.ఆర్. మార్గదర్శకంలో కళాశాలలు, సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్న దొడ్ల వినయకుమార్ రెడ్డి, విద్యాధరకుమార్ రెడ్డిలకు అభినందనలు తెలిపారు. తదుపరి డెంగీ, మలేరియా స్వైన్‌ఫ్లూ, టైఫాయిడ్ తదితర విషజ్వరాలపై వృద్ధులకు అవగాహన కల్పించారు. సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సభ్యులు నల్లూరు రామకృష్ణ ప్రసాద్, సతీష్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



108 మంది రక్తదానం

ప్రజాశక్తి-కావలి : స్వచ్ఛంద రక్తదానం మానవత్వానికి ప్రతీక అని కలాం ట్రస్ట్ అధ్యక్షులు పేరూరి వెంకట సాయితేజ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో కలాం ట్రస్ట్, సర్వ్ విత్ లవ్ ఇండియా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 108 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సాయితేజ మాట్లాడుతూ గత వారం రోజులు సామాజిక మధ్యమాల ద్వారా తాము చేసిన విజ్ఞప్తిని మన్నించి, అత్యధిక సంఖ్యలో పట్టణ యువకులు రక్తదానం చేశారన్నారు. రోడ్డు ప్రమాద బాధితులు, ప్రసవించే తల్లులు, వివిధ రోగ పీడితులు, తలసేమియా బాధిత చిన్నారులకు సకాలంలో రక్తం అందకపోతే వారి ప్రాణాలకు ముప్పు ఉంటుందని, అందువలన రక్తకేంద్రాలలో రక్తనిల్వలు ఎల్లప్పుడూ పుష్కలంగా ఉంచవలసిన బాధ్యత యువతదే అని అన్నారు. ఈ మహత్తర సేవా కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు, శిబిర నిర్వహణకు సహకరించిన వాలంటీర్లు, సంస్థ సభ్యులకు మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తు న్నామన్నారు. కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందించి, అభినందించారు.


గ్రంథాలయంలో 'చదవటం మా కిష్టం'

ప్రజాశక్తి-కావలి : కావలిశాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి బొమ్మల కోటేశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం పిల్లల కోసం చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులతో పుస్తకాలు చదవించడం, కథలు వినిపించడం వంటి ఆసక్తికరమైన కార్యకలాపాలు నిర్వహించారు. తదుపరి కథలోని నీతిని పిల్లలకు వివరించగా,వారు ఆసక్తిగా విన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు, గ్రూప్స్‌నకు ప్రిపేర్ అవుతున్న ఆశావాదులు, పిల్లలతో కలిసి పుస్తకాలు చదివించి, పుస్తకంలోని విషయం గురించి చర్చించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి పి.వెంకటేశ్వర్లు, మదన్, పాఠకులు పాల్గొన్నారు.

ఎన్.ఎం.ఎం.ఎస్. పరీక్ష నిర్వహణ

ప్రజాశక్తి-కావలి : రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు, విశ్రాంత లెక్చరర్ ఎంవిఎన్ ప్రసాదరావు ఆధ్వర్యంలో కావలి విశ్వశాంతి ఉన్నత పాఠశాల నందు ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్ష 8వ తరగతి ప్రభుత్వ పాఠశాలల, విద్యార్థులకు నిర్వహించారు. విశ్రాంత లెక్చరర్ ఎంవీఎన్ ప్రసాద్ రావు, విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్.బాషా మాట్లాడుతూ ఈ టెస్ట్‌కు 189మంది వివిధ ప్రాంతాల నుండి బాలబాలికలు ఎంతో ఉత్సహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ పరీక్ష మా రత్నమ్మ ఫౌండేషన్ ద్వారా జరిపినందు వల్ల పేద, బడుగు, బలహీన విద్యార్థులలో సృజనాత్మక శక్తీ, మేధాశక్తి పెంపొందించుకొనుటకు ఉపయోగ పడుతుందన్నారు.

కావలి తీరంలో అప్రమత్తం



ప్రజాశక్తి-కావలి : ముంథా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం కావలి మండలం తుమ్మలపెంట తీరంలో అధికారుల ఉత్తర్వులు మేరకు మెరైన్ ఎస్ఐ జానకి రామిరెడ్డి ఆధ్వర్యంలో మెరైన్ పోలీసులు అప్రమత్తమయ్యారు. మత్స్యకారులను, పర్యాటకలను సముద్రం వద్దకు రానివ్వకుండా, గట్టి చర్యలు చేపట్టారు. రాకపోకలను నిషేధిస్తూ భారీకేడ్లు పెట్టి, ప్రజలు 27,28 తేదిలలో ఎవరూ రాకూడదని, తాడ్లు కట్టి, అక్కడే గస్తీ ఏర్పాటు చేశారు.

దుకాణంలో షార్ట్‌సర్క్యూట్


ప్రజాశక్తి-సంగం : సంగం బస్టాండ్ సెంటర్లోని ఓ ప్రొవిజన్స్ దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పొగలు అలుముకున్నాయి. పొగలు గమనించిన స్థానికులు వెంటనే దుకాణం యజమానికి సమాచారం అందించారు. వెంటనే యజమాని అక్కడికి చేరుకుని కరెంట్ సిబ్బంది సహాయంతో పవర్ కట్ చేసి.. మంటలను అదుపులోకి తెచ్చారు. వెంటనే అప్రమత్తవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్పటికే కొంతమేర వస్తువులు కాలిపోవడంతో.. స్వల్పంగా నష్టం వాటిల్లిందని యజమాని వాపోయారు.

నిరంతర విద్యుత్ సరఫరాకు సిబ్బంది సిద్ధం

- ఎపిఎస్‌పిడిసిఎల్ సిజిఎం కె.ఆదిశేషయ్య

ప్రజాశక్తి-నెల్లూరు

మొంథా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు నిరంతరం విద్యుత్తు సరఫరా చేసేందుకు, తుపాన్ ప్రభావంతో ఏర్పడే నష్టాన్ని అధిగమించేందుకు, అత్యవసర సమయంలో ప్రజలకు సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది, సామగ్రి సిద్ధం చేసుకున్నామని ఎపిఎస్‌పిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ కె.ఆదిశేషయ్య అన్నారు. వాతావరణ శాఖ నుంచి వస్తున్న హెచ్చరికల నేపథ్యంలో నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో వారి మాటల్లో..



ప్రశ్న. ఇటీవల జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాలల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. సిబ్బంది వెంటనే స్పందించి విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే ప్రస్తుతం వాతావరణ శాఖ నుంచి వస్తున్న మొంతా తుపాన్ హెచ్చరికల నేపథ్యం సమస్యలను అధిగమించేందుకు ముందస్తు చర్యలు ఏమైనా తీసుకున్నారా..?

జవాబు. మొంథా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకోని విద్యుత్ విభాగం సిద్ధంగా ఉంది. వాతావరణ శాఖ నుంచి మొంథా తుపాన్‌కు సంబంధించిన హెచ్చరికల నేపథ్య ంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహి ంచాం. ఈ సమావేశం నిరంతరతను కాపాడడంలో తుపాను ప్రభావాన్ని తగ్గించే చర్యలు, విద్యుత్ సరఫరా ేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితులలో త్వరిత చర్యలపై సమీక్షించాం. తుపాను ప్రభావం కారణంగా ఎటువంటి విపత్తు వచ్చినా విద్యుత్ సరఫరా వ్యవస్థపై ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. జిల్లా స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు అన్ని సిబ్బంది అలర్ట్ చేశాం. జిల్లాలోని అన్ని డివిజన్లలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశాం. అంతే కాకుండా జిల్లా కేంద్రంలోనివిద్యుత్ భవన్‌లో ప్రధాన కంట్రోల్ ఏర్పాటు చేసి సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నాం.

ప్రశ్న. అత్యవసర సమయంలో సేవలందించేందుకు ఎంత మంది సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. ఎన్ని బృందాలుగా ఏర్పాటు చేశారు. విద్యుత్‌పోల్స్ పడిపోతే పరిస్థితి ఏమిటి, జనరేటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉన్నాయా..?

జవాబు. తుపాను సమయంలో అవసరమైన 8 మీటర్ల, 9.1 మీటర్ల విద్యుత్ పోల్స్ తగిన మొత్తంలో ప్రతి డివిజన్‌లో ఇప్పటికే సిద్ధంగా ఉంచాం. అత్యవసర పరిస్థితుల్లో చర్యలు తీసుకునేందుకు 43 ప్రత్యేక బృందాలు (బ్యాచులు), మొత్తం 355 మంది సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. విధి నిర్వహణలో అవసరమైన సమయంలో వినియోగించుకొనేందుకు డ్రిల్లింగ్ మెషిన్లు, జనరేటర్లు, ట్రాన్స్ఫార్మర్లు (త్రీ ఫేజ్, సింగిల్ ఫేజ్) సిద్ధం చేసుకున్నాం. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం 55 స్క్వేర్ యం.యం. కండక్టర్లు ఇతర అవసరమైన మెటీరియల్ స్టాక్ అందుబాటులో ఉన్నాయి. అదనంగా, ఫీల్డ్‌లో ఉన్న సిబ్బంది అధికారులు తుపాను పరిస్థితు ల్లో వేగంగా స్పందించేందుకు శిక్షణ ఇచ్చి సిద్ధం చేశాం. విద్యుత్ లైన్‌లు, ట్రాన్స్ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టామని సంబంధిత అధికారులకు సూచనలు చేశాం.

ప్రశ్న. తుఫాన్ సమయంలో విద్యుత్ ప్రమాదా లను నివారించేందుకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటీ, సమస్య ఏర్పడిన సమయంలో ఎవరిదృష్టికి తీసుకెళ్ళాలి..?

జవాబు. తుపాను సమయంలో ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రజలు విద్యుత్ లైన్లకు దగ్గరగా వెళ్లరాదు. ఏవైనా వైర్లు తెగిపడి కనిపిస్తే వెంటనే స్థానిక లైన్‌మెన్ లేదా కంట్రోల్ రూమ్ నంబర్లకు సమాచారం అందజేయాలి. ప్రజల సహకారంతో తుపాను ప్రభావాన్ని తగ్గించగలం. "మొంథా" తుపాను నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిరంతరంగా కొనసాగి, ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యల భాగంగా ఏపిఎస్‌పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.శివశంకర్ ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ క్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్‌గా తనను (చీఫ్ జనరల్ మేనేజర్ కె.ఆదిశేషయ్య) నియమించటంతో జిల్లాలోని విద్యుత్ సరఫరా వ్యవస్థను 24x7 పర్యవేక్షించే ఏర్పాటు చేశాం. తుపాను ప్రభావంతో జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ తుపానును తేలికగా తీసుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని విభిన్న డివిజన్ల పర్యవేక్షణ కోసం అధికారులను నియమించాం. కావలి, కోవూరు, ఆత్మకూరు డివిజన్ల పర్యవేక్షణ బాధ్యతలు జనరల్ మేనేజర్ విజయన్‌కు అప్పగించాం. నగరం, రూరల్ నియోజకవర్గం పరిధిలో పర్యవేక్షణ బాధ్యతలు జనరల్ మేనేజర్ బి.జగదీశ్‌కు అప్పగించాం. హెడ్‌క్వార్టర్‌లో సిద్ధంగా ఉండడం, అవసరమైతే వెంటనే ఫీల్డ్‌లో చేరేలా ఏర్పాటు చేయడం వంటి సూచనలు జారీ చేశాం. అంతేకాకుండా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు అందరూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశాం. తక్షణ సమాచార మార్పిడి కోసం కమ్యూనికేషన్ వ్యవస్థను మరింత వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశాం.

ఇంటర్వ్యూ



కోటి సంతకాలు సేకరిస్తున్న ముడియాల మురళీ కృష్ణారెడ్డి

ప్రయివేటీకరణకు వైసిపి వ్యతిరేకం

ప్రజాశక్తి-వరికుంటపాడు

కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం హైదరాబాదులోని రమ్య గ్రౌండ్స్‌లో ఐటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ వింగ్ జాయింట్ సెక్రెటరీ ముడియాల మురళీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేయడం దుర్మార్గమైన పని అని పేద, మధ్య తరగతి పిల్లలు డాక్టర్లు కావాలనేది కలగానే మిగులుతుందని ఈపాటికే సగ భాగంపైన మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయిందని కొన్ని కాలేజీల్లో అడ్మిషన్లు జరిగి విద్యా బోధన జరుగుతుందని మరి కొంతమేర నిధులు వెచ్చించినచో మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తవుతాయని అలాకాకుండా కూటమి ప్రభుత్వం మొండిగా మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణతో పాటు ఐటీ ఉద్యోగులందరినీ కలుపుకొని ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీవింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఐటీ వింగ్ ప్రెసిడెంట్ కోసంరెడ్డి సునీల్ రెడ్డి, వైసిపి ఐటీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాలు అందించాలి

ప్రజాశక్తి-దగదర్తి

వర్షాలు పుష్కలంగా కురిసి నార్లు పోసుకునే సమయం కావడంతో ప్రభుత్వం ఇంతవరకు రైతులకు సబ్సిడీ విత్తనాలు అందించలేదని ఎపి రైతు సంఘం జిల్లా కోశాధికారి గోపసాని రమేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్నిగ్రామాల్లో నార్లు పోసుకునే సమయం కావడంతో రైతులకు సబ్సిడీ విత్తనాలు అందక అధిక ధరలతో విత్తనాలు కొనాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అంతేగాక దళారులు నకిలీ విత్తనాలు తెచ్చి అమ్మడంతో అది తెలియని రైతు ఆ విత్తనాలు తీసుకుని వచ్చి పొలాల్లో నాటడం వల్ల సరిగా దిగుబడి రాక రైతు నష్టపోయే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. అందువల్ల ప్రభుత్వం రైతులకు వెంటనే సబ్సిడీ విత్తనాలు అందించే రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

చేనేత మగ్గాలు పరిశీలన

ప్రజాశక్తి-సంగం : సంగంలో చేనేత కార్మికుల మగ్గాలను ఆదివారం జబలి శాఖ ఎ‌ఒ రజిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత కార్మికుల మగ్గాలలో వర్షపు నీరు చేరడంతో మగ్గాలు పనులు లేక ఇబ్బందులు పడుతున్నట్లు చేనేత కార్మికులు ఆమె దృష్టికి తెచ్చారు. చేనేత కార్మికులకు నెలరోజులు పాటు ఉపాధి కోల్పోతున్నామని వాపోయారు. సుమారు 200 మగ్గాలు చేనేత కార్మికులు మగ్గాల్లోకి నీరు చేరడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆమెకు పేర్కొన్నారు. ఈ వివరాలు పై అధికారులకు తెలియజేసి వారికి న్యాయం జరిగేటట్లుగా చర్యలు చేపడతామని తెలిపారు.



మగ్గంను పరిశీలిస్తున్న ఎఒ రజనీ

విఒఎలపై రాజకీయ వేధింపులు

ప్రజాశక్తి - ఉదయగిరి

వెలుగు పథకంలో పొదుపు సంఘాల విఒఎలుగా పనిచేస్తున్న వారిపై మానుకోమని రాజకీయ వేధింపులు చేయడం తగదని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో పొదుపు విఒఎలు 12 మందితో నియోజకవర్గ కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కోడే రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి మహిళా పొదుపు సంఘాలకు మధ్య వారధిగా విఒఎలు విధులు నిర్వహిస్తున్నారని అలాంటి వారికి పనికి తగ్గ వేతనం చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే వారిపై విధులు మానుకోమని రాజకీయ వేదింపులు చేస్తున్నారని వాటిని మానుకొని వారికి పనికి తగ్గ వేతనాన్ని రూ.26వేలు అందించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఉద్యోగులకు అందే పిఎఫ్, ఇఎస్‌ఐలు వర్తించేలా చూడాలన్నారు. ఇప్పటిదాకా పుట్టిన జీవనాధారంగా ఐదు ఆరు నెలలకు వేతనాలు వస్తున్న బతుకు జీవనం సాగిస్తున్నారని అలాంటి వారిని రాజకీయ వేధింపులు చేస్తే సహించేది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు గడ్డం నాగేశ్వరరావు, నాయబ్, మహిళా సంఘ నాయకురాలు కామాక్షమ్మ, విఒఎలు చంటి, స్రవంతి, విజయ్, సరస్వతి, స్వప్న, సుభాషిణి, కస్తూరి, అనసూయ, విజమ, తులసి, ఆమని, దాక్షాయని, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

పోలీసు అమరవీరులకు నివాళులు

ప్రజాశక్తి కోవూరు

సమాజ రక్షణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కోవూరు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ "ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను రక్షించగలదన్న నిజాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి" అని తెలిపారు. సమాజ భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టిన పోలీసు సిబ్బంది త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అమర వీరుల స్మరణార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. రక్తదానం అనేది యాక్సిడెంట్‌లు, ప్రసూతి వంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే మహత్తర కార్యమన్నారు. సేవాభావంతో ముందుకు వచ్చి రక్తదానం చేస్తున్న యువతను ఆమె అభినందించారు. "రక్తదానం చేసే ప్రతిఒక్కరూ ప్రాణదాతలు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ప్రేరణ కావాలి" అని ఎంఎల్‌ఎ ఆకాంక్షించారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావు, సర్కిల్ సిఐలు సుధాకర్ రెడ్డి (కోవూరు), సురేంద్రబాబు (కొడవలూరు), శ్రీనివాసులు రెడ్డి (బుచ్చిరెడ్డిపాళెం) తో పాటు పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-సంగం : మండల కేంద్రంలో పోలీసుల అమరవీరుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా పోలీసులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. ముందుగా అధికారులు, టిడిపి నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. పలువురు ప్రజలు, యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ కేశవ చౌదరి, ఆర్‌డిఒ పావని, డిఎస్‌పి వేణుగోపాల్, గిరినాయుడు, కాటమ్రెడ్డి రవీంద్రారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్, టిడిపి కర్నాటి రవీంద్రారెడ్డి, సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, డైరెక్టర్లు పట్టాభిరామిరెడ్డి, జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

వెహికల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-కోవూరు

కర్నూలు జిల్లాలో ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదం జరిగిన నేపథ్యంలో అప్రమత్తమైన మోటార్ వెహికల్ అధికారులు ఆదివారం ఉదయం కోవూరు సమీపంలోని నందలగుంట వద్ద జాతీయ రహదారిపై ప్రయివేటు ట్రావెల్ బస్సులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు బస్సులలో ఎమర్జెన్సీ డోర్లు, అగ్నిమాపక పరికరాలు, సీటింగ్ అమరికలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, బీమా పత్రాలు తదితర అంశాలను ఖచ్చితంగా పరిశీలించారు. నిబంధనలను ఉల్లంఘించిన, అవసరమైన పత్రాలు లేని కొన్ని బస్సులను సీజ్ చేయారు, కొన్నింటికి జరిమానాలు విధించారు. ఈ తనిఖీల్లో మోటార్ వెహికల్ అధికారులు బాలమురళీ కృష్ణ, రఫీ పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు



ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి కోవూరు

మౌజన్, ఇమాములకు గౌరవ వేతనం ఇవ్వాలని కోవూరు ఆవాజ్ మండల కార్యదర్శి ఎస్‌కె చాన్‌బాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పెళ్ళకూరు కాలనీ 9 మందితో ఆవాజ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. శాఖ అధ్యక్షుడిగా సిద్ధిక్, కార్యదర్శిగా సంధాని భాషా, సహాయ కార్యదర్శిగా చాంద్‌బాషా, ఉపాధ్యక్షులుగా ఎస్ కె బాబు, కోశాధికారిగా షఫీ, సభ్యులుగా సుభాని, మహబూబ్ బాషా, మస్తాన్ భాష, మస్తాన్ ఎన్నికయ్యారు.

ప్రాణాలు నిలిపేందుకు రక్తదానం

ప్రజాశక్తి-ముత్తుకూరు



ఆపదలో ఉన్న వారి ప్రాణాలను నిలిపేందుకు రక్తదానం దోహద పడుతుందని కృష్ణపట్నం సర్కిల్ సిఐ రవినాయక్ అన్నారు. శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించగా సిఐ ప్రారంభించారు. మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున్ యాదవ్ హాజరయ్యారు. నోవా బ్లడ్ బ్యాంక్ బృందం రక్త దాతల నుంచి రక్తాన్ని సేకరించింది. కార్యక్రమంలో ముత్తుకూరు, కృష్ణపట్నం పోర్టు ఎస్‌ఐలు ప్రసాద్ రెడ్డి, జెపి శ్రీనివాస్ రెడ్డి, హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు, తదితరులున్నారు.



కంపచెట్లు తొలగింపు

ప్రజాశక్తి-మర్రిపాడు

తుఫాను ప్రభావంతో పడమటి నాయుడు పల్లిలో కురిసిన భారీ వర్షానికి వంకలు వాగులు ఉధృతంగా ప్రవహించాయి. విషయాన్ని తెలుసుకున్న మండల తహశీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ గ్రామాన్ని శుక్రవారం పర్యవేక్షించారు. గ్రామంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వంక కరకంచ వద్దకు నిండి గ్రామంలో వర్షం వచ్చినప్పుడు ప్రజలు దాటడానికి ఇబ్బంది కరంగా ఉందని గ్రామ పెద్దలు తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన తహశీల్దార్ రాబోయే మొంథా తుఫాను దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యలో భాగంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలత దగ్గరుండి గ్రామంలో వంకలో నీళ్ల ప్రవహించడానికి అడ్డంగా ఉన్న చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. తహశీల్దార్ తక్షణ స్పందనపై గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

అటవీప్రాంతంలో కొండచిలువ సంచారం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని కృష్ణాపురం అటవీ ప్రాంతంలో కొండచిలువ సంచరించడం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఆదివారం బెదుసుపల్లి కాలనీకి చెందిన కొందరు యువకులు పుట్టగొడుగుల కోసం అడవికి వెళ్లారు. మాలకొండ సమీపంలో ఆకస్మాత్తుగా కొండచిలువ కనిపించడంతో భయంతో పరుగులు తీశారు. మళ్లీ వారి కొండర వ్యక్తులను తీసుకొని వెళ్లగా ఓ జింకను మింగి బయటకు వెళ్ళ గక్కినట్లు తెలిపారు. సిబ్బంది సహకరించి కొండచిలువను పట్టుకోవాలని కోరారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ముత్తుకూరు : బ్రహ్మదేవి పంచాయతీ పరిధిలో కాలువ గట్టుపై నివసిస్తున్న 70 గిరిజన కుటుంబాలకు మౌలిక సదుపాయాలు కల్పించే ప్రక్రియలో వర్షాకాలంలో చలికి తట్టుకునే విధంగా దుప్పట్లు సర్వేపల్లి రైతు సాయం చేశారు. తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం టిడిపి గౌరవాధ్యక్షులు ఎంఎల్‌ఎ సూచన మేరకు దుప్పట్లను గిరిజన కుటుంబాలకు అందజేశామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన కుటుంబాలకు ఎంఎల్‌ఎ సేవ దృక్పథం ఉందన్నారు. కార్యక్రమంలో సొసైటీ సంఘం అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

మొంథా తుపాను ఎదుర్కొనేందుకు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు సహాయ చర్యలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు సూచించామన్నారు. బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండం ఏర్పడిందని, అది వచ్చే వాయువ్య దిశగా కదిలి తుపానుగా మారే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు వేటల వేటకు వెళ్లరాదని, అసలు అవసరమైతే తప్ప ఎవరూ బయటికి రావద్దని హెచ్చరించారు.

అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపనలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలో శ్రీ కోదండ రామాలయం భూమి పూజ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. తొలుత రూ.51 లక్షల జల్జీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న వాటర్ ట్యాంకు శంకుస్థాపన చేశారు. రూ.31లక్షలతో సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపన చేశారు. అనంతరం భక్తులందరితో కలిసి రూ.1.50 కోట్లతో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి శాస్త్రోక్తంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం చంద్రబాబు నాయుడు తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభి వృద్ధి, పునర్నిర్మాణ పనులకు కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం దృష్టిలో సుమారు 27 వేల ఆలయాలు ఉన్నాయని, ప్రతి ఆలయంలో కూడా ధూప దీప నైవేద్యాలు సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా, ఆత్మకూరు నియోజక వర్గంలో గ్రామదేవతల ఆలయాల నిర్మాణానికి, నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్క ఆలయానికి రూ.5లక్షలు చొప్పున ఆత్మకూరు నియోజకవర్గంలో 77 గ్రామాలకు రూ.3.85 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 17 ఆలయాల పునర్నిర్మాణ పనులు మొదలు పెట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 59 ఆలయాల ధూపదీప నైవేద్యం కింద ప్రతి ఆలయానికి రూ.10వేలు ఆయా అర్చకుల ఖాతాకు జమ చేస్తున్నట్లు తెలిపారు. టిటిడి శ్రీవాణి నిధులతో గ్రామాల్లో నూతన ఆలయాల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలోని నలుమూలల తిరుగుతు న్నానని, ఎవరూ చింతించాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలోని అన్ని దేవస్థానాలను సందర్శిస్తూ ఆలయాల అభివృద్ధి కోసం పూజలు, సేవలు చేస్తున్నామని, తాను ఎక్కడికి పోలేదని, నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ పావని, నియోజకవర్గ స్థాయి టిడిపి నాయకులు, ఎఎస్‌పేట మండల అధ్యక్షులు,టిడిపి నాయకులు ఏలూరి మాల్యాద్రి నాయుడు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనం



ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

రూ.25వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-కావలి

దళిత, గిరిజన సంఘాల జెఎసి ఆత్మకూరు మండల అధ్యక్షుడు కప్పల వెంగళరావు శివరాం యాక్సిడెంట్‌కు గురై, మొత్తం కూడా ఇరిగిపోయి అతని కాలు తీసివేయాలని డాక్టర్లు చెప్పడంతో జెసి భక్తులు కోసం దళిత గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ అయిన దేవరకొండ సుధీర్ బాబు దగ్గరికి వచ్చి సహాయం చేయమని అడగగా, ఆయన వెంటనే స్పందించి దళితబంధు ఫౌండేషన్ ద్వారా రూ.25వేలు అందజేశారు. ఆయన సాయం చేసినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో దళిత గిరిజన సంఘాల జేఏసీ ఫౌండర్ పాలెట్టి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సముద్రాల దావీదు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సల్ల మాధవి, ఎఎస్‌పేట మండల అధ్యక్షులు రవి, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

వెంకటరమణ నేత్రదానం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం వైకుంఠపురంకు చెందిన చలంచర్ల వెంకట రమణ నాగరాజ్ కుమార్ (60) ఆదివారం ఉదయం నెల్లూరు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. వీరి నేత్రాలను ఆయన సోదరులు చలంచర్ల ఫణీంద్ర కుమార్, సమీప బంధువు చలంచర్ల వెంకట కళ్యాణ్ చక్రవర్తుల ప్రేరణతో, కావలి రెడ్ క్రాస్ సహకారంతో, కుమారుడు చలంచర్లకార్తీక్ అంగీకారంతో నాగరాజ్ కుమార్ నేత్రాలను నెల్లూరుప్రభుత్వ ఆసుపత్రికి దానం చేశారు. నాగరాజు కార్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రికార్యాలయ రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించారు. తరువాత నేత్రదానం సర్టిఫికేట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగ కన్వీనర్ ఐరింద్ర శ్రీవాణి మాట్లాడుతూ, దీనంగ వాతావరణ కుమార్ కుటుంబ సభ్యులు విషాదంలో కూడా సామాజిక బాధ్యతతో నేత్ర దానానికి ముందుకురావడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 151వ నేత్రదాన మని ఆమె తెలిపారు.

